క్లుప్తంగా

విశ్వకర్మ యోజన పథకాన్ని వినియోగించుకోవాలి



శిక్షణ పూర్తి చేసుకున్న మహిళకు సర్టిఫికెట్ అందిస్తున్న దృశ్యం

నరసాపురం: ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ సింక్రో సర్వ్ వ్యవస్థాపకుడు అడపా సురేష్ సూచించారు. పీఎం విశ్వకర్మ పథకంలో వైఎన్ కళాశాలలో కుట్టు మెషీన్ శిక్షణ పూర్తిచేసుకున్న 10 బ్యాచ్‌లకు శుక్రవారం సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ మాట్లాడుతూ విశ్వకర్మ పథకంలో చేతి వృత్తులకు సంబంధించిన శిక్షణతో పాటుగా ఆర్థిక సాయం కూడా అందిస్తారని చెప్పారు. కార్యక్రమంలో వైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరత్నం, డీన్ గంధం రామకృష్ణ పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక



యలమంచిలి మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం

యలమంచిలి: యలమంచిలి మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా కొంతేరు గ్రామానికి చెందిన పాస్టర్ బత్తుల దేవదానం శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మేడపాడు గ్రామంలోని పసుపులేటి డేవిడ్‌రాజు చర్చిలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘ గౌరవ అధ్యక్షుడిగా గంధం చిన్నబాబు, కార్యదర్శిగా చిలకపాటి సువర్ణరాజు, కోశాధికారిగా మెకాలే బాబు పీటర్సన్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పాస్టర్లు యోహాన్‌రాజు (రాజబాబు), తిమోతి, రాజ్‌కుమార్, ప్రవీణ్, విజె దాసు, రాజేష్, సురేష్, ఇస్సాక్, రవికుమార్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌గా మద్దాల



మద్దాల వెంకట్రావు

నరసాపురం రూరల్: నరసాపురం తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ (ఎన్నికలు)గా మద్దాల వెంకట్రావు ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇప్పటి వరకూ భీమవరం మండలం దెయ్యాలతిప్ప గ్రామంలో గ్రేడ్-1 వీఆర్వోగా పనిచేశారు. ఇటీవల సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం గ్రేడ్-1 వీఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి అవకాశం కల్పించింది. దీనిలో భాగంగా వెంకట్రావు పదోన్నతి పొంది నరసాపురంలో బాధ్యతలు చేపట్టారు.

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

పెనుమంట్ర: మండలంలోని జుత్తిగ గ్రామంలో ఉన్న శ్రీషిర్డీసాయిబాబా ఆలయం 24వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం సాయిబాబా విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో అఖండ అన్నసమారాధన జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు తమనంపూడి నాగిరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ తమనంపూడి వీర్రెడ్డి, పెనుగొండ ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు గుడిమెట్ల సాయి మురళిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కొవ్వూరి చిన్నారెడ్డి, నల్లమిల్లి దానిరెడ్డి పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాల పరిశీలన

భీమవరం అర్బన్: గొల్లవానితిప్పలో కొప్పర్తి వీరాస్వామి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (హెచ్‌క్యూఏఎస్) బృంద సభ్యులు రెండో రోజు శనివారం నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. డాక్టర్ ఎమ్ఎస్ సౌమ్య మహంతి నేతృత్వంలో సభ్యులు పీహెచ్‌సీని పర్యవేక్షించి ఔట్ పేషెంట్స్ ఎంత మంది వస్తున్నారు? వారికి ఎలాంటి వైద్య సేవలు అందుతున్నాయి? ఆస్పత్రిలో సౌకర్యాలు పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు ఆన్‌లైన్ విధానం తదితర వాటిపై వైద్యాధికారులతో చర్చించారు. వీరి వెంట బృంద సభ్యులు ప్రతీష్ సూర్యకాంత్ లెజెడె, జిల్లా క్వాలిటీ మెడికల్ ఆఫీసర్ తోట అనిత, పీహెచ్‌సీ వైద్యాధికారిని ఎ.అరుణరాణి ఉన్నారు.

జూదరుల అరెస్ట్

పాలకోడేరు: శృంగవృక్షం శివారులో కోడిపందేలు, జూదం ఆడుతున్న వారిపై పోలీసులు శనివారం దాడి చేశారు. ఈ దాడుల్లో రూ.9020, 13 మోటారు సైకిళ్లు, 5 మొబైల్ ఫోన్లు, ఒక కోడి, ఒక కోడి కత్తిని స్వాధీనం చేసుకుని పదిమందిపై కేసు నమోదు చేసినట్లు పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

మొగల్తూరు: ఆంధ్రప్రదేశ్‌లో తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చారని, అలాగే వలంటీర్ల వ్యవస్థ ప్రవేశపెట్టి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల వద్దకే తీసుకెళుతున్నారన్నారు. శనివారం మొగల్తూరు పంచాయతీలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ముందుగా మొగల్తూరు చేరుకున్న ఆయనకు వైఎస్సార్ సీపీ నాయకులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. స్థానిక గోగులమ్మ పేటలో రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని, భవానీ కాలనీలో రూ.43.60 లక్షతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, సత్రవుపాలెంలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రానికి, ముక్కు వారి వీధిలో రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం భవానీ కాలనీలో రూ.30 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు వెచ్చించి రహదారులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అంతే కాక జలజీవన్ మిషన్ నిధులతో ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగు నీరందించేందుకు పైప్‌లైన్‌లు ఏర్పాటుతో పాటు ఓహెచ్‌ఎస్‌ఆర్‌లు నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పడవల మేరీ, ఉప సర్పంచ్ బోనం నర్సింహరావు, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు దూసనపూడి జ్యోతి మహేశ్వరి, ఎన్నాబత్తుల ఉషారాణి, కుక్కల సుశీల, మోకా మహాలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, నాయకులు కుక్కల కృష్ణ మోహన్, దూసనపూడి దొరబాబు, అనంత సుబ్రమణ్యం, ఆకన దొరబాబు, పడవల సత్యనారాయణ, అల్లం అంజిబాబు, బాల నాగమల్లేశ్వరరావు, పాలా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మొగల్తూరు: గోగులమ్మ పేటలో కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు



నరసాపురం రూరల్: లక్ష్మణేశ్వరంలో రహదారిని ప్రారంభిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

ప్రతి ఇంటికీ తాగునీరు

నరసాపురం రూరల్: నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ సమృద్ధిగా మంచినీరు అందించడమే లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం నరసాపురం మండలం యర్రంశెట్టివారిపాలెం గ్రామంలో ఆరు నివాశిత ప్రాంతాలకు జల జీవన్ మిషన్ నిధులు రూ.62.2లక్షల వ్యయంతో చేపట్టిన తాగునీటి సరఫరా అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ ఇప్పటికే ఈ గ్రామంలో మంచినీటి సరఫరా కోసం నిధులు కేటాయించామన్నారు. నరసాపురం నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ నిధులతో చేపట్టిన పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. తొలుత నరసాపురం ఆర్అండ్‌బీ రహదారి నుంచి వయా వైఎస్‌పాలెం, పితాని మెరక, రామన్న పాలెం ఆర్అండ్‌బీ రహదారి వరకూ రూ.2.70 కోట్లతో నిర్మించిన రహదారిని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో లక్ష్మణేశ్వరం, వైఎస్ పాలెం గ్రామాల సర్పంచ్‌లు, తిరుమాని వెంకట్రాజు, యర్రంశెట్టి నాగముత్యమాంబ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు దొంగ మురళీకృష్ణ, ఆప్కాబ్ మాజీ చైర్మన్ అంద్రాజు చల్లారావు, చాగంటి సత్యనారాయణ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి బాబులు పాల్గొన్నారు.

కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాం

పెనుగొండ: గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన పెనుగొండలో కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించి వారికి అండగా నిలిచామని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం పెనుగొండలోని శ్రీ నగరేశ్వర స్వామి కాలనీ బీడులో గడపగడపకూ మన ప్రభుత్వం నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నగరేశ్వర స్వామి కాలనీలో మాజీ ఎమ్మెల్యే వంక సత్యనారాయణ కాలంలో స్థలాలు కేటాయించారని, అదేవిధంగా కోడి పందేల దిబ్బలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పేదలకు స్థలాలు కేటాయించినా, మౌలిక సదుపాయాలు కల్పనలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే రూ..1.25 కోట్లుతో కోడి పందేల దిబ్బలోనూ, రూ.80 లక్షలతో నగరేశ్వర స్వామి కాలనీలో రోడ్లు నిర్మించామన్నారు. అదేవిధంగా రెండు కాలనీల్లోనూ విద్యుత్ సదుపాయం కల్పించామన్నారు. త్వరలోనే నగరేశ్వర స్వామి కాలనీకి ప్రధాన రహదారి నిర్మాణం చేపడతామన్నారు.



పెనుగొండ: నగరేశ్వర స్వామి కాలనీ బీడులో ఆలయ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పెనుగొండ: విద్యుదాఘాతానికి గురై చేతులు పోగొట్టుకొన్న నరసింహమూర్తిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

నరసింహమూర్తికి పరామర్శ

ఇటీవల విద్యుత్ఘాతంతో రెండు చేతులూ పోగొట్టుకొన్న పెనుగొండ నగరేశ్వర స్వామి కాలనీకి చెందిన వీరవల్లి నరసింహమూర్తిని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల కన్వీనరు పలివెల శ్రీను, పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి పవన్ కుమార్, యూత్ మండల కన్వీనరు సుంకర నాగబాబు, ఆకిశెట్టి చంటి, కోళ్ల అప్పారావు, చెవ్వేటి రాజు, రాపాక చిట్టిబాబు, నౌడు దుర్గారావు, వెలగల శ్రీనివాస రెడ్డి, నక్కా శ్రీను, గాజుల బులి పుల్లారావు, నాగిశెట్టి నరసింహరావులు పాల్గొన్నారు.

విగ్రహప్రతిష్ఠాపనోత్సవంలో శ్రీరంగనాథరాజు

పోడూరు: పోడూరు శివారు చింతలతోటలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి సహకారం అందించిన ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజుకు కమిటీ సభ్యులు, సంఘస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చేకూరి సూరిబాబు, మాజీ మండల కన్వీనర్ రుద్రరాజు శివాజీరాజు, సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం..అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు



బాడవలో సచివాలయం ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

యలమంచిలి: సంక్షేమం..అభివృద్ధి పథకాలను ప్రభుత్వానికి రెండు కళ్లుగా చేసుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అన్నారు. మండలంలోని బాడవ గ్రామంలో రూ.43 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.21.80 లక్షలతో నిర్మించిన హెల్త్ సెంటర్, రూ.20 లక్షలతో నిర్మించిన వాటర్‌ట్యాంకులను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన చేస్తున్న జగనన్నకు వచ్చే ఎన్నికలలో ప్రజలంతా బాసటగా నిలవాలని ఆమె కోరారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మాట్లాడుతూ గత ఎన్నికలలో బాడవ గ్రామంలో వైఎస్సార్ సీపీకి ఓట్లు రాకపోయిన జగనన్న అవేమి పట్టించుకోకుండా అభివృద్ధి పనులకు విరివిగా నిధులు మంజూరు చేశారన్నారు. ప్రజలు కూడా కులాలకు అతీతంగా జగనన్నకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఇలపకుర్తి లక్ష్మీ నరసింహారావు, ఎంపీపీ రావూరి వెంకటరమణ, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వినుకొండ చిన్న, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ రావూరి రామకృష్ణ నాయకులు వినుకొండ రవి, ఉచ్చుల స్టాలిన్, లంక చిరంజీవి, గవర చంద్రరావు, గెల్లు చంద్రరావు, గెల్లు గణపతి, వినుకొండ బాలాజీ, ఇంటి గంగాధర్, రాయి కృష్ణ తదతరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించండి



గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ కుడుపూడి సతీష్, ఎస్సై కాకి శివనారాయణ

యలమంచిలి: ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రజలంతా సహకరించాలని పాలకొల్లు రూరల్ సీఐ కుడుపూడి సతీష్ కోరారు. పోలీసుల పల్లె నిద్రలో భాగంగా శుక్రవారం రాత్రి రూరల్ సీఐ సతీష్, యలమంచిలి ఎస్సై కాకి శివనారాయణ పోలీస్ సిబ్బందితో కలిసి అబ్బిరాజుపాలెం, దొడ్డిపట్ల, బూరుగుపల్లి, మట్టవానిచెరువు గ్రామాలలో పర్యటించారు. ప్రజలను నేరుగా కలుసుకుని సమస్యలు తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికలలో ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించి ఓటేయాలని కోరారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని హితవు పలికారు. ఓటీపీ ఎవ్వరితోనూ షేర్ చేసుకోవద్దని వివరించారు. డబ్బులు వచ్చాయంటూ వస్తున్న లింక్‌లను క్లిక్ చేయవద్దని ఆయన కోరారు. ఉద్యోగం ఇస్తామని, డబ్బులు కాజేసి పారిపోయే మోసగాళ్లకు దూరంగా ఉండాలని సీఐ సతీష్ కోరారు.

ట్రాఫిక్ నిబంధనలపై క్విజ్ పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంవీఐ ఎం.వెంకటేశ్వరరావు

పాలకొల్లు అర్బన్: రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం సెయింట్ మేరీ స్కూల్‌లో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలకు గురి అవుతున్నారని వెంకటేశ్వరరావు చెప్పారు. అలాగే ద్విచక్ర వాహనాన్ని నడిపే తల్లిదండ్రులు ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోమని తల్లిదండ్రులకు విద్యార్థులు గుర్తు చేయాలని సూచించారు. అలాగే 9,10 తరగతి విద్యార్థులకు ట్రాఫిక్ నియమ, నిబంధనలు, సిగ్నల్స్‌పై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీల్లో జి జెమినారత్నం ప్రథమ, డి ఆకాంక్ష ద్వితీయ, పి హారిక తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ లిబిన్, కరస్పాండెంట్ సిస్టర్ త్రిషా మాత్యూ పాల్గొన్నారు.

నాటిక పోటీల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

పాలకొల్లు సెంట్రల్: కళలకు నిలయమైన పాలకొల్లు పట్టణంలో నేటికి కళాపరిషత్ ఆధ్వర్యంలో నాటిక పోటీలు నిర్వహిస్తూ పాలకొల్లు కళావైభవాన్ని చాటి చెబుతున్నామని కళాపరిషత్ అధ్యక్షుడు కేవీ కృష్ణవర్మ అన్నారు. శనివారం పట్టణంలో ఓ ప్రైవేటు అతిధిగృహంలో పాలకొల్లు కళాపరిషత్ ఆధ్వర్యంలో 15వ జాతీయ స్థాయి నాటిక పోటీలు ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణవర్మ మాట్లాడుతూ పట్టణంలో కళాపరిషత్ నిర్వహణకు సినీ నిర్మాత అల్లు అరవింద్, హీరో అల్లు అర్జున్, బన్నీ వాసుల ప్రోత్సాహంతో ఎంతో ఉందన్నారు. కళాప్రియుల ప్రోత్సాహం వల్ల నేటికి కళలకు ఆదరణ ఉందన్నారు. స్థానిక అద్దేపల్లి వారి సత్రం ప్రాంగణంలో మార్చి 3,4,5 తేదీల్లో నాటికలు నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.ఎస్.పి.ఎన్ వర్మ, జక్కంపూడి కుమార్, మేడికొండ శ్రీనివాసరావు, మానాపురం సత్యనారాయణ, విటాకుల వెంకటరమణ, షేక్ పీర్‌సాహెబ్, కొణిజేటి గుప్త, దాసరి నాని, రెడ్డి వాసు, నడపన శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న కళాపరిషత్ సభ్యులు

వైభవంగా సీతారామచంద్ర ఆలయ పునః ప్రతిష్ఠాపన



నూతనంగా నిర్మించిన రామాలయం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక సుబ్బారాయుడు గుడి సెంటర్‌లో సుమారు వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన రామాలయాన్ని నూతనంగా పునః ప్రతిష్ఠాపన చేయనున్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు హనుమత్ లక్ష్మణ సీతా సమేత శ్రీ రామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పట్నాల కిషోర్ కుమార్, రమావాణి దంపతులు నిర్వహించనున్నారు. శనివారం విఘ్నేశ్వరపూజ, మండపారాధన, అఖండ దీపారాధన, వేదపారాయణం, హోమాలు నిర్వహించి గ్రామోత్సవం చేశారు. ఆదివారం సర్వదేవతా మండప పూజలు, వేదపారాయణం, నీరాజన మంత్రపుష్పం, దర్బారు సేవ, హోమకళ్యాణం, ఆదివారం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సామూహిక అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ శ్రీరామ మందిరం అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో తులా రామలింగేశ్వరరావు, యాళ్ల అయ్యప్ప, మార్నెళ్ల మాణిక్యాలరావు, మద్దాల అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అతిరుద్ర యాగ మహోత్సవాలు



కవిటంలో అతిరుద్ర యాగ నిర్వహిస్తున్న వేదపండితులు

పోడూరు: కవిటం గ్రామంలో శ్రీ సహస్రచండీ సహిత మహాసౌర పూర్వక చతుర్వేద స్వాహాకార సహిత దశమహావిద్యా పూర్వక అతిరుద్ర మహాయాగ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. యాగమహోత్సవాల్లో భాగంగా 7వ రోజైన శనివారం వేదపండితులు, భక్తులు అతిరుద్ర యాగం, గణపతి పూజ, గోపూజ, పుణ్యాహవాచనం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి పార్వతీసహిత కోటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఆధ్యాత్మికవేత్త జంధ్యాల శ్రీనివాసశర్మ(నెలమూరు శర్మ), కవిటం సొసైటీ చైర్మన్ కర్రి శ్రీనివాసరెడ్డి, మండ కాశీవిశ్వనాధరెడ్డి, మేడపాటి రామారెడ్డి, సత్తి రామచంద్రారెడ్డి, పడాల సత్యనారాయణరెడ్డి, సత్తి మురళీకృష్ణారెడ్డి , కర్రి రామిరెడ్డి తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

యలమంచిలి: ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో లయన్స్ క్లబ్ కూడా భాగస్వామి కావాలన్నదే తమ అభిమతమని లయన్స్ క్లబ్ పాలకొల్లు శాఖ అధ్యక్షుడు డాక్టర్ మేడపాటి జోగిరెడ్డి అన్నారు. మేడపాడు హైస్కూల్లో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ రూరల్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు రక్త, నేత్ర, దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ జ్యోతి, డాక్టర్ మణికంఠ దంత పరీక్షలు చేశారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ బుక్స్, పెన్సిల్స్ అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ రీజనల్ చైర్మన్ ఫణీంద్రుడు, మెంబర్లు అద్దాల వాసుదేవరావు, జెపి నారాయణ, గోటేటి ఫణిబాబా, సతీష్, సుబ్బారావు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంకట్రావు, ఎంపీటీసీ దేగల సూర్యప్రభ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సీఎంఓకి కృతజ్ఞతలు

పెనుగొండ: ఇటీవల అనారోగ్యానికి గురై గుంటూరు ఆసుపత్రిలో వెన్నుపూస శస్త్ర చికిత్స చేయించుకుంటున్న వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి సీఎంఓకి, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి శనివారం కృతజ్ఞతలు తెలిపారు. నాణ్యమైన వైద్యం అందించేందుకు ఎప్పటికప్పుడు విద్యా మౌలిక వసతుల కల్పన కార్పొరేషన్ డైరెక్టరు కొవ్వూరి వేణుమాధవ రెడ్డి ద్వారా పర్యవేక్షించి అండగా నిలిచారన్నారు.

ఠాకూర్ సేవలు మరువలేనివి

పెనుగొండ: అత్యంత వెనుకబడిన తరగతుల్లోని నాయీ బ్రాహ్మణ సామాజికి వర్గానికి చెందిన జననాయక్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ చేసిన సేవలు మరువలేనివని నాయీ బ్రాహ్మణుల సంఘ గౌర వ అధ్యక్షుడు తోటపల్లి సత్యనారాయణ కొనియాడారు. శనివారం ఠాకూర్ 36వ వర్ధంతి సందర్భంగా ఆచంటలోని మదన గోపాల స్వామి ఆలయంలో చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు అలజింగ్ శ్రీను, మల్లువలస రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు పట్నాల కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు చిక్కాల అరుణ్‌కుమార్, మల్లువలస రత్న శ్రీను, మల్లువలస సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

నరసాపురం: వైఎన్ కళాశాల గ్రంథాలయానికి కళాశాల పూర్వ విద్యార్థి విలువైన పుస్తకాలను వితరణ చేశారు. కళాశాలలో 1960–61 మధ్య చదివిన ముప్పర్ల శ్రీనివాస్‌జీ యర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమీలో ప్రచురితమైన తెలుగు సాహిత్య ఆధ్యాత్మిక పుస్తకాలను లైబ్రరీ అధికారులకు అందించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వేదిక్ అకాడమీలో ప్రచురితమైన శ్రీ భాష్యం, ఉత్తర రామాయణం వంటి పుస్తకాలు అమూల్యమైన తెలుగు సాహిత్య సంపద అని అన్నారు. శ్రీనివాస్ జీయర్‌ను ఫోన్‌లో అభినందించారు. ప్రిన్సిపాల్ సీహెచ్ కనకారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం
పెనుమంచిలి (గ్రా), ఆచంట (మం) పశ్చిమగోదావరి జిల్లా
e-Procurement Tender
NIT NO. P/COE/24/2024-02, Date: 17.01.2024
ద్వజస్థంబం పునఃప్రతిష్టాపన చేయుట కొరకు e-procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్ సైట్‌ను చూడగలరు.
ఇట్లు:
కార్యనిర్వహణాధికారి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Union Bank
యడ్లబజార్‌బ్రాంచ్ (27531), డి.నెం.29-2-24, సుబ్బారాయుడు గుడి దగ్గర, పాలకొల్లు, ప.గో.జిల్లా.
పిన్-534260, ఫోన్:08814-222712, Email : ubin0827531@unionbankofindia.com
స్వాధీనత ప్రకటన రూల్ 8 (1) (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (యాక్ట్ నెం.54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందరి రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారం [illegible] యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యడ్ల బజార్ బ్రాంచ్ (27531) [illegible] తేది.30.10.2023 న డిమాండ్ నోటీసు జారీ చేయటమైనది. ఋణగ్రహీత : శ్రీ బండి [illegible], మరియు హామీదారు : శ్రీ [illegible] రూ.35,75,929.35/- [illegible]
ఋణగ్రహీత మరియు హామీదారు [illegible] సెక్షన్ 13(4) క్రింద [illegible] 14.02.2024 తేదీన స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు [illegible]
[illegible] రూ.35,75,929.35/- [illegible] యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యడ్ల బజార్ బ్రాంచ్ (27531) [illegible]
[illegible] సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని [illegible]
స్థిరాస్తి వివరములు
ఆంధ్రప్రదేశ్, ప.గో.జిల్లా, యలమంచిలి మండలం, [illegible] గ్రామ పంచాయితీ, ఆర్ఎస్ నెం.188-5, [illegible] డోర్ నెం.6-28 [illegible] 46'9". [illegible]
తేది : 14.02.2024 — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : [illegible] — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నరసాపురం డివిజన్
9010223729 (ఆచంట)
9010201609 (నరసాపురం)
9505507552 (పాలకొల్లు)
Office mail : tpgadvt@gmail.com